

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 18 జనవరి 2025 | 12 పేజీలు


### అర్హులైన ప్రతి కుటుంబానికి

# రేషన్ కార్డును అందజేస్తాం

- రేషన్ కార్డుల పంపిణీపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం
- తప్పుడు ప్రచారాలు చేస్తే నమ్మవద్దు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**సూర్య చిగురుమామిడి**

అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డును అందజేస్తామని, ప్రతిపక్షాల మాటలు నమ్మి ఎవరు అధైర్య పడద్దని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పాత రేషన్ కార్డులను తొలగిస్తున్నారన్న ప్రచారాన్ని ఎవరో నమ్మవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు.జనవరి 26నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని,రెండు కోట్ల 81లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని అన్నారు. 90లక్షల పాత రేషన్ కార్డుల గురించి చర్చ కాదని,గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా కొత్తగా పెళ్లయిన వారికి,కొత్త కుటుంబాలకు,పలు కుటుంబాల్లో మార్పులు, చేర్పులు,అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే సంబంధిత అధికారికి విజ్ఞాపత్రాలు ఇవ్వచ్చని, పాత రేషన్ కార్డులను తొలగించడం లేదని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా 12వేలు ఇస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు ఇందుర్తిని మండలం ఏర్పాటు (మిగతా 2లో)

### లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే

# కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య, హుజురాబాద్ రూరల్**

లింగ నిర్ధారణ పరీక్షలు ఏ ఆసుపత్రిలోనైనా చేస్తే చట్టప రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో నిబంధనలకు విరుద్ధమైన అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నామని, చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. మనకు ఆరోగ్యం కంటే ఏది ఎక్కువ కాదని, తమతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని మహిళలకు సూచించారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు కీలకమని, ఈ సమయంలో తీసుకున్న పౌష్టికాహారంతో (మిగతా 2లో)

# పేద ప్రజల అపన హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



**సూర్య గంగాధర**

అనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడి, ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అపన హస్తంగా నిలుస్తుందని చొప్పదండి శాసనసభ్యులు అన్నారు. గంగాధర మండలం మధురనగర్ క్యాంపు కార్యాలయం లో వివిధ గ్రామాలకు చెందిన 90 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద (మిగతా 2లో)

### మహనీయుల ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- బహుజనుల అభ్యున్నతికి పాటుపడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే
- పలు విగ్రహాల ఆవిష్కరణలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**సూర్య చందుర్తి**

భారతదేశంలోని గొప్ప గొప్ప మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో దాతల సహకారంతో మండల కాంగ్రెస్ కార్య నిర్వా హణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో గల మోత్కరావుపేట గోవిందారం రోడ్డు ప్రక్కన నెలకొల్పిన బుద్ధ విగ్రహం అలాగే రాజీవ్ గాంధీ బస్ స్టాండ్ సమీపంలో గల సెస్ కార్యాలయం ముందు భాగంలో నెలకొల్పిన మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను శుక్రవారం రోజున వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ ప్రతినిధులు,వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్ర ప్రతిష్టకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీ యులు దేశానికి ఎన్నో సేవలు చేశారని బహుజనులంటే శూద్రులని అన్ని అనగారి వర్గాలకు చెందిన ప్రజలని తెలిపిన మహనీయులు జ్యోతిరావు పూలే అని గౌతమ బుద్ధుడు (మిగతా 2లో)



### అర్హుల గుర్తింపు

# సర్వే పకడ్బందీగా చేయాలి



- పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

2లో

**సూర్య,ఇల్లంతకుంట**



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




కొత్తపల్లి నుండి శిలాజి నగర్ వరకు

## డబల్ రోడ్డు నిర్మించండి మహాప్రభో...

- గంగిరెద్దుకు వినతి పత్రం ఇచ్చి వినూత్న నిరసన
- కొత్తపల్లి నుండి గంభీరావుపేట వరకు 10 కి. మీ. గ్రామస్తుల పాదయాత్ర
- డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

సూర్య గంభీరావుపేట

గంభీరావుపేట మండలం కొత్తపల్లి ఎల్లమ్మ ఆలయం నుండి శిలాజి నగర్ వరకు నాలుగు కిలోమీటర్ల డబల్ రోడ్డు మంజూరు చేయాలని శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటే గణేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి రాజుపేట గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కొత్తపల్లి నుండి గంభీరావుపేట వరకు సుమారు 10 కిలోమీటర్ల మహా పాదయాత్ర శుక్రవారం చేపట్టారు. అనంతరం మండల డిప్యూటీ తహసిల్దార్ అపర్ణ రెడ్డికి డబల్ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి నుండి శిలాజి నగర్ వరకు డబల్ రోడ్డు మంజూరు చేయాలని గతంలో అనేకసార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టిన గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన గాని పనులు ప్రారంభించలేదన్నారు. కొత్తపల్లి రోడ్డు గుంతలుగా ఏర్పడి చాలా ఇబ్బందిగా ఉందని చాలాసార్లు మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్‌కు ఎన్నోసార్లు విన్నవించామని గ్రామస్తులు తెలిపారు. పలుమార్లు ధర్నాలు రాస్తారోకోలు నిరాహార దీక్షలు భిక్షాటనలు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసనలు తెలియజేయడం జరిగిందని రోడ్డు గుంతల వలన బస్సు



సౌకర్యం సరిగా లేక గర్భిణీ స్త్రీలకు వృద్ధులకు విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో గుంతలను ఒకటి రెండు సార్లు తాత్కాలికంగా పూడ్చివేయడం జరిగిందని గ్రామంలో గ్రామస్తుల సంతకాల సేకరణ కూడా చేసి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం కూడా సమర్పించామని గ్రామస్తులు అన్నారు. కొత్తపల్లి రాజుపేట శిలాజి నగర్ గిరిజన తండాలు నుండి ప్రతినిత్యం కొనుగోలు అమ్మకాలు చేయడానికి వ్యాపారులు వ్యాపారం చేయడానికి వస్తూ పోతుంటారని రోడ్డు అధ్వానంగా ఉన్నందున వ్యాపారులు ఆయా గ్రామాల ప్రజలు రావడానికి రాకపోకలు ఇబ్బందులకు గురవుతున్నారని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కాలయాపన చేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రూ. 5కోట్ల 40 లక్షలు మంజూరు చేసి శిలాఫలకం వేశారని పనులు ప్రారంభించలేదని గ్రామస్తులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనైనా డబల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసి కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టాలని కొత్తపల్లి రాజుపేట గ్రామస్తులు డిమాండ్. మహా పాదయాత్రలో భాగంగా కొత్తపల్లి గ్రామంలో గంగిరెద్దుకు వినతిపత్రం ఇచ్చి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ మహా పాదయాత్రకు ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు కృష్ణకాంత్ యాదవ్ మహేష్ యాదవ్ లు సంఘీభావం తెలిపారు. బిజెపి నాయకులు శ్రవణ్ యాదవ్ పర్శ గౌడ్ రాజుపేట మాజీ సర్పంచ్ అల్లె సత్యం అన్వేష్ దినేష్ నవీన్ మన్మోహన్ భాను మహేష్ రాజు ప్రవీణ్ కొత్తపల్లి రాజుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.




## తెలంగాణలో కాంగ్రెస్ పతనం ఆరంభమైంది

- మానకొండూరు మాజీ ఎమ్మెల్యే. డా.రసమయి బాలకిషన్

- ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు - బాధితులకు పరమార్శ

సూర్య,ఇల్లంతకుంట

తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభమైందని,ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ పేర్కొన్నారు.శుక్రవారం మండలం లోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించి,గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన రైతులు రైతుబంధు రాలేదని, పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదని బాధపడుతున్నారని, మహిళలకు ఏ ఒక్కరికి మహాలక్ష్మి పథకం కింద ఇవ్వాల్సిన రూ.2500 ఇవ్వట్లేదని,వృద్దులకు పెంచుతానన్న





పెన్షన్స్ పెంచలేదని,సంవత్సరం కాలంలో రెండు నెలలు పెన్షన్స్ ఎగబెట్టారని,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరని, ఏ ఊరుకి వెళ్లిన ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని వారి సంక్షేమ పథకాలను, జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటున్నారన్నారు. ఇదే విదంగా కొనసాగితే ముందు ముందు కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో తిరిగే పరిస్థితి ఉండదని ప్రజలు వారి పాలన మీద తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నరని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగే పరిస్థితి లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేసే సోయి లేక ప్రతిపక్ష నాయకులను కేసు ల పేరుతో వేదిస్తూ ప్రజలను దృష్టి మరల్చే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పి వైస్ చైర్మేన్ సిద్దం వేణు, బిఆర్ఏస్ మండల పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,పార్టీ శ్రేణులు, మీసరగండ్ల అనీల్ కుమార్, పాల్గొన్నారు.

## గర్భధారణపై ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు

సిరిసిల్ల సూర్య టౌన్



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలకు జిల్లాలోని ఐఎంఏ హాల్లో ప్రమాద గర్భాధారణ నిర్వహణ, శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ చరిత్ర తెలుసుకొనుట వారి రక్తహీనత, అధిక రక్తపోటు, పశువపూర్వ రక్తస్రావం,మూర్ఛ రోగం, కామెర్లు,గత సిజేరియన్ సెక్షన్, గుండె జబ్బుతో గర్భాధారణ,గర్భాధారణలో ఊపిరి ఆడకపోవడం,పిండం ఎదుగు దల పరిమితి,గర్భం సమయములో 20 వారాలకు ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండానే ప్రసవం,గర్భాదరణ సమయంలో హెచ్ఐవి, తగ్గిన పిండం కదలికలు, మానసిక ఆరోగ్యం,గర్భాదరణ సమయంలో బరువు పెరుగుట, పెరినియల్ ట్రామా నివారణ లాంటివి ముందస్తుగా గుర్తించి మాతృ,శిశు మరణాలను తగ్గించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పి ఓఎంహెచ్ఎన్ డాక్టర్ అంజలినా ఆల్ఫ్రెడ్, డాక్టర్ అఖిల, డాక్టర్ సౌజన్య, ఐహెచ్ఆర్ పిటియం డైరెక్టర్ డాక్టర్ చేతన్ హైదరాబాద్, డీడియం కార్తీక్‌లు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ బి రామ్మోహన్

సూర్య తంగళ్లపల్లి



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ బి రామ్మోహన్. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడప రాదని, ఏదైనా ప్రమాదం జరుగుతే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయబడుతుందని, వాహనాలకు నెంబర్ ప్లేట్లు, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లు వాహనం నడిపేటప్పుడు ఉండాలని,మద్యం సేవించి వాహనం నడప రాదని, వాహన చట్టాలను విధిగా పాటించాలని లేనియెడల చట్టపంమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్‌లో మరణించిన అలువాల లక్ష్మీ కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వెంగళ శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, గుడిసె దేవ రాజు, ప్రేమ్ చారి తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సూర్య తంగళ్లపల్లి



తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో జె.రవీనా (బర్త) స్వామి 35,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జే ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కదారి సునీల్ రెడ్డి,మండల నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్,ప్రశాంత్, రవి,చెంద్రయ్య,సత్తయ్య, మల్లయ్య,కూతురి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంధం చెరువులో ఆరు క్వింటాళ్ల చేపలు మృతి

సూర్య బోయినపల్లి



అనంతపల్లి గ్రామంలోని బంధం చెరువులో చేపలు మృతి చెందాయి. స్థానికుల ప్రకారం శుక్రవారం ఉదయం బంధం చెరువులో చేపలు పడుదామని మత్స్యకారులు వెళ్లే సరికి దాదాపు 6 క్వింటాళ్ల చేపలు చనిపో వడంతో లక్ష రూపాయల వరకు నష్టం వాటిలిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లలో ఏదైనా కలపడంతో చనిపోయినట్టు అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని చేపలను పరీక్షల నిమిత్తం తీసుకెళ్లారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మత్స్యకారులు రాములు, మొండయ్య కోరారు.

## నేరెళ్ల పిఎసిఎస్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత

సూర్య తంగళ్లపల్లి



నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆకస్మిక తనకిలో హాజరు పట్టికను పరిశీలించి సకాలంలో విధులను నిర్వర్తించాలని వైద్యాధికారులకు సూచించారు.కేంద్ర ఆరోగ్య పథకాలను సమీక్షించి సకాలంలో లక్ష్యాలను సాధించాలని దిశా నిర్దేశం చేశారు.ఆరోగ్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో డాక్టర్ జిందం రేఖ, వైద్య సిబ్బంది ఉన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి
శనివారం 18 జనవరి 2025 5


## మాతా శిశు ఆస్పత్రిపై మంత్రికి నిర్లక్ష్యం ఎందుకో చెప్పాలే

- ఓట్లు వేసి గెలిపించి మంత్రిగా చేసిన మంథని ప్రజల కష్టాలు తీర్చరా
- రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి ఈ సర్కారుది
- మెరుగైన వైద్యసేవలందించిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌దే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన సేవలు అందిస్తే, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని, సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మాసాలుగా గైనకాలజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గం లోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించక పోవడం దురదృష్ట కరమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని, తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే ప్రజలకష్టాలను పట్టించుకోవడం లేదని, రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకా లజిస్ట్ డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రి హోదాలో ఉండి ఈ ప్రాంత ప్రజలను పురోగతిలోకి తీసుకెళ్లాల్సి ఉండగా అందుకు బిన్నంగా తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యేను ఐదు సార్లు, ఆయన తండ్రిని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని ప్రజలను ఓట్ల యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారి గురించి ఏనాడు ఆలోచన చేయలేదని అన్నారు. రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథనిలో మాతా శిశు ఆస్పత్రిని మంజూరీ చేయించి నిర్మించామని, అటుతర్వాత వైద్యులను నియమించి ఈ ప్రాంత ఆడబిడ్డలకు కాన్పులు చేయించామని అన్నారు. సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవికాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటూ తన ఆడబిడ్డల్లా బావించి ఏసీలు పెట్టించామని, అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించా మని ఆయన గుర్తు చేశారు. ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రి అయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని, మరిన్నిసౌకర్యాలు మెరుగుపడుతాయని భావిస్తే అందుకు బిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయనవాపోయారు. ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎంతో మంది ఆస్పత్రికి వైద్యంకోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖని, కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30కిలో మీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని, అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టక పోవడం బాధాకరమన్నారు. తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సింగరేణిలో భూసేకరణపై యాజమాన్యం దృష్టి

- ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో పలు ఓపెన్ కాస్ట్‌ల విస్తీర్ణకు భూసేకరణ చేయడంపై యాజమాన్యం దృష్టి సారించిందని శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ నుంచి వచ్చిన ఎస్టేట్ జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. సెంటినరీ కాలనీ ఆర్జీ-3, గోదావరిఖనిలోని ఆర్జీ-1 జీఎం లు నరేంద్ర సుధాకర్ రావు, డి.లలిత్ కుమార్‌లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. భూ సేకరణ పై వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1లో 330 హెక్టార్ల అటవీ శాఖ భూమి, ఓసీపీ-2లో 88 ఎకరాల పట్టా భూమి , జీడికే-5 వ ఓపెన్ కాస్ట్ లో 103 ఎకరాల భూమికి అవార్డు పాస్ చేయడం జరిగిందని తెలిపారు. ఆర్.జీ-1 సుందిల్లలో 265 ఎకరాల భూమి మైనింగ్ లీజ్ కింద ఉందని, కొందరు వ్యక్తులు వాటిలో పంటలు పండిస్తున్నారని, దీనిని త్వరలో స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. మణుగూరు వీకే ఓపెన్ కాస్ట్ లో 928 హెక్టార్ల భూమి ఫేజ్-1 కింద క్లియరెన్స్ వచ్చిందని, ఫేజ్-2కు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. మణుగూరు ఓపెన్ కాస్ట్ కు 58 ఎకరాల అటవీ శాఖ భూమి, 160 హెక్టార్ల పట్టా భూమి, జె.కె ఓపెన్ కాస్ట్ లో 152 నుండి హెక్టార్ల భూమి, గోలేటి ఓపెన్ కాస్ట్ కి 615 హెక్టార్ల భూమి, శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ కు 200 హెక్టార్ల భూమి, ఆర్.కే ఓసీపీ కి ఫేజ్-2 లో 365 హెక్టార్ల అటవీ శాఖ భూమి అవసరం ఉందని తెలిపారు. ఇతర ఓపెన్ కాస్ట్ లకు భూమి అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా సీ అండ్ ఎండీ నునావత్ బలరాం, డైరెక్టర్(పా) జి. వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టేట్ ఆఫీసర్ కనవెన ఐలయ్య, అడిషనల్ మేనేజర్ సురేష్, డిప్యూటీ మేనేజర్ శ్రీనివాస్, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్ ఆకుల శ్యామల ఉన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

- ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు
- రోడ్డు భద్రతపై డ్రైవర్లకు కు అవగాహన

**సూర్య-పెద్దపల్లి రూరల్**




ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు అన్నారు. రోడ్డు భద్రత, రోడ్డు సైన్ బోర్డులపై ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు ఆధ్వర్యంలో కారు, వ్యాన్, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు రోడ్డు భద్రత మసోత్సవాలలో భాగంగా డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక వాడాలని అన్నారు. యువత నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఎక్కువ మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని,యువకులు రేపటి తరాలకు మార్గ దర్శకులుగా నిలవాలని అన్నారు. ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలని సూచించారు. పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వ కూడదని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. మంచి విద్యను అందిస్తే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సమాజం గురించి పిల్లలకు వివరించాలని, వారిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గంజాయికి పిల్లలు బానిసలుగా మారకుండా చూడాలని, సెల్ ఫోన్ వాడకం మంచి, చెడు రెండు ఉంటాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సి ఐ అనిల్ కుమార్, ఎస్సై సహదేవ్ సింగ్, ఏ ఎ వి ఐ మధు, సిబ్బంది పాల్గొన్నారు.



## కూటి కోసం...కోటి తిప్పలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



"కూటి కోసం...కోటి తిప్పలు" అనే సామెత తప్పు పుట్టలేదు. రామగిరి మండలం రాంనగర్‌లో గురువారం రాత్రి ఒక కుటుంబం పొట్ట తిప్పల కోసం తన చిన్నారి బిడ్డను ఒక కట్టె మీద ఉంచి పైకి లేపి సర్కస్ సాహసం చేశారు. అక్కడ ఈ విన్యాసం చూసినవారు రూపాయో, ఆటానో ఇస్తే తీసుకొని వెళ్లారు.

- పీవీరావు,
సెంటినరీ కాలనీ

## పథకాల సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

- తాహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో రామ్మోహన చారి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ఇంటింటి సర్వేను అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో రామ్మోహన చారిలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో స్థానిక అధికారులు చేస్తున్న సర్వే వివరాలను పరిశీలించారు. రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సర్వే విషయంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న పథకాల ఎంపిక ప్రక్రియ అన్ని గ్రామాలలో పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల లబ్ధిదారుల జాబితా వివరాలను ప్రదర్శించాలని సూచించారు.వారి వెంట డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీఓ కిరణ్, ఆర్ ఐ రాజేందర్, అజీమ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ,పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, తపస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ,ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పనిచేయాలని అన్నారు.సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయం చేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలతో అందరిమన్ననలను పొందాలని పిలుపునిచ్చారు. సంఘం సభ్యులు కులదైవం మార్కండేయ ప్రతిమను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు జ్ఞాపికగా అందించి సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు. జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, సలహాదారులు డాక్టర్ దుబాసి విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుందారపు నరేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు ఎనగందుల రాజప్రసాద్, చింతకింది రమేష్, స్వరూప రాణి, పల్లెర్ల కుమారస్వామి, ఆడెపు శ్రీనివాస్, ఒద్నాల రజిత, బొమ్మ మమత తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

## - గణనాథున్ని దర్శించుకుని పునీతులైన భక్తజనం

**సూర్య, మంథని**

సంకష్టహర చతుర్థి శుక్రవారం రోజున రావడం తో గణనాథుని ఆలయాలు అన్ని భక్తులతో కిట కిటలాడాయి. దైనందిన జీవితంలో మానవులు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ (అంగారక) సంకష్ట హర చతుర్థి దీక్షతో తొలగిపోతాయని శాస్త్రాల్లో చెప్పబడింది. కొత్తగా చతుర్థి చేసిన వారు అంగా రక చతుర్థి రోజున దీక్ష తీసుకోవడం ఒక ఆనవా యితీ. ప్రతి మనిషి తన జీవితంలో ఎదుర్కొంటు న్న సమస్యలను అధికమించడానికి సంకష్టహర చతుర్థి రోజున ఉపవాస దీక్ష చేపట్టడం అనాదిగా పాటిస్తున్న నియమం. సంకష్టహర చతుర్థి రోజున శ్రీ విఘ్నేశ్వరుని పూజించి ఆలయంలో 21 ప్రదక్షిణాలు చేసి ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే అన్ని సంకటాలు తొలగి పోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మంథని పట్టణంలోని శ్రీ మహా గణపతి దేవాలయంలో సిద్ది, బుద్ధి సమేతంగా కొలువుతీరిన గణనాథున్ని సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని మంగళవారం భక్తులు స్వామివారిని దర్శించుకు న్నారు. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత వచ్చే చవితి తిథి రోజున సంకష్టహర చతుర్థి వస్తుంది. ఈ రోజున రాత్రి 10 గంటల 28 నిమిషములకు చంద్రోదయం అనంతరం స్వామివారి పూజ చేసి భోజనం చేయడం ఎంతో శ్రేయస్కారం. ఈ రోజున ఉపవాస దీక్ష స్వీకరిస్తే జీవితంలో ఎదుర్కొంటు న్న విఘ్నాలన్ని తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా శ్రీ మహాగణపతి



దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరిం చారు. దేవతలలో మొట్టమొదట పూజించబడే ఎంతో విశిష్టత కలిగిన శ్రీ విఘ్నేశ్వరున్ని పూజించడం వల్ల అన్ని కష్టాలు తొలగిపోయి అంతాశుభం జరుగుతుందనే విశ్వాసంతో సంకష్టహర చతుర్థి దీక్షను స్వీకరిస్తారు. ఈ రోజున విఘ్నేశ్వరునికి ఇష్టమైన గరిక (దూర్వాలు) సమర్పించడం అలాగే 21 ఉండ్రా ళ్ళు నైవేద్యంగా సమర్పిస్తే విఘ్నేశ్వరునికి ప్రీతి పాత్రలవుతారు అని శాస్త్రాల్లో చెప్పబడింది. ఈ రోజున చంద్రోదయం అనంతరం భోజనం చేయడం ఈ దీక్షలో ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఆలయ పూజారి పల్లి రాము భక్తుల సౌకర్యార్థం గణపతి ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

# కార్మికులకు పింఛన్ సేవలను మరింత మెరుగుపరుస్తాం

## - పింఛన్ నిధి సుస్థిరతకు సమష్టిగా కృషి చేయాలి

## - హైదరాబాద్‌లో సీఎంపీఎఫ్ 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ) 183వ బోర్డు ఆఫ్ ట్రస్టీల సమావేశంలో శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో జరిగింది. కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పింఛన్ దారుల సంక్షేమం దృష్ట్యా పింఛన్ నిధి సుస్థి రతకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. తొలిసారిగా హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రి త్వ శాఖ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, సీఎంపీఎఫ్ అధికారులు, బొగ్గు కంపెనీల ప్రతినిధులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తి ద్వారా దేశ అభివృద్ధి కి కృషి చేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత



కల్పించడం కోసం సీఎంపీఎఫ్ ద్వారా సేవలు అందిస్తున్న విషయాన్ని బొగ్గు మంత్రి త్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ గుర్తుచేశారు. ఈ పింఛన్ సేవలను మరింత మెరుగు పరచడంతో పాటు, కార్మికులకు పింఛన్ భద్రతను కల్పించ డంపై విస్తృతంగా చర్చించారు. పింఛన్ నిధిని ఆర్థికంగా పరిపుష్టి పరచడం, పింఛన్ నిధిని అత్యంత పారదర్శకంగా సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రూపిందర్ బ్రార్, సంయుక్త కార్యదర్శి, ఫైనాన్షియల్ సలహాదారు మిస్ నిరుపమ కొట్రూ, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ సంతోష్, సీఎంపీఎఫ్ కమిషనర్ విజయ్ కుమార్ మిశ్రా, యూనియన్‌ల నుంచి బోర్డు ఆఫ్ ట్రస్టీలు రామేంద్ర కుమార్, కె.లక్ష్మారెడ్డి, డి.డి.రామానందన్, రాకేష్ కుమార్, ఆశీష్ క్రిష్ణ మూర్తి, డి.ఎన్.సింగ్, సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, ఎస్ఈసీఎల్ సీఎండీ డాక్టర్ ప్రేమ్ సాగర్ మిశ్రా, కోలిండియా డైరెక్టర్(పర్సనల్) డాక్టర్ వినయ్ రంజన్, డైరెక్టర్ (ఫైనాన్స్) ముకేశ్ అగర్వాల్ హాజరయ్యారు. సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వ రరెడ్డి, జీఎం(కో-ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (వెల్ఫేర్) శ్రీనివాసరావు, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి, తదితరులు పాల్గొన్నారు.

## మంథని గురుకుల ఉపాధ్యాయుడికి గౌరవ డాక్టరేట్

**- రాజనీతి శాస్త్రంలో డాక్టరేట్ పొందిన సుధాకర్ యాదవ్**

**సూర్య, మంథని**



మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలుర)లో విధులు నిర్వహిస్తున్న సోషల్ అధ్యాపకుడు సుధాకర్ రాజ నీతి శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందినట్లు కాకతీయ యూనివర్సిటీ నుండి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని చింత గూడెం గ్రామానికి చెందిన గోస్కుల రామయ్య, అదెమ్మ దంపతుల కు జన్మించిన సుధాకర్ కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వీరన్న పర్యవేక్షణలో పర్ఫామెన్స్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షి యల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్ తెలంగాణ స్టేట్ ఏ కేస్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ,అనే సిద్ధాంత గ్రంథానికి కాకతీయ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. మారుమూల ప్రాంతములో జన్మించిన గోస్కుల సుధాకర్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఆయు ధాలను చేతబట్టే అటవీ ప్రాంతంలో పుట్టి, మహనీయుల ఆలోచనతో ప్రభావితమైన సుధాకర్ ఉన్నత ఆలోచనతో ఉన్నత విద్యపై మక్కువ పెంచు కుని పీజీ, ఎం ఇడి, ఎల్ ఎల్ బి, పూర్తి చేసి ప్రస్తుతం సోషల్ వెల్ఫేర్ లో పి జి టి గా పని చేస్తూనే డాక్టరేట్ పొంది యువతకు ఆదర్శంగా నిలుస్తు న్నారు. ఈ సందర్భంగా సుధాకర్ ను సోషల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ మనో హర్, రీసెర్చ్ సూపర్ వైజర్ ప్రొఫెసర్ వీరన్న, ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ప్రొఫెసర్ రామచంద్రం, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, బి ఓ స్ చైర్మన్ డాక్టర్ క్రిష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజులు మరియు స్కాలర్స్ అభినందించారు.

## 175 క్వార్టర్లు...తీసుకున్నవి 21 క్వార్టర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని సెక్యూరిటీ కార్యాలయంలో శుక్రవారం క్వార్టర్ల కేటా యింపుకు కౌన్సిలింగ్ జరిగింది. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 175 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 61 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 26 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్టేట్స్ జీఎం గుంజపడుగు రఘుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ. రెడ్డి, సాయి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డీజీఎం బి.రాజేంద్ర కుమార్, ఎస్టేట్స్ అధికారి కనవేన.ఐలయ్య, డివై.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది నల్లవెల్లి మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఏమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు స్వామి యాదవ్ ఆదేశాల మేరకు నియోజ



కవర్గం తీన్మార్ మల్లన్న టీం కో కన్వీ నర్ ఉమ్మల్ల రాజేందర్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో రావనేవ శ్రీనివాస్, వద్లూరి సాగర్, కాల్వ వేమారెడ్డి, గణేష్, మోక్ష,చంద్రశేఖర్, శ్రీను, మల్లన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు విజ్ఞన్న యువసేన అండ

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



పేదింటి ఆడబిడ్డకు విజ్ఞన్న యువసేన అండగా నిలి చింది. పెద్దపల్లి పట్టణం లోని ఒకటవ వార్డు బంధంపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కుక్క లలితకు శు క్రవారం విజ్ఞన్న యువసేన ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు. నియోజకవర్గంలో నైపుణ్యం కలిగిన నిరుపేద మహిళలకు ఆర్థిక భరోసాగా కుట్టు మిషన్లతో పాటు, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆద ర్శంగా నిలుస్తున్నారు విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి. ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ తనకు తోచిన సహాయం అంది స్తూ సేవా కార్యక్రమాల్లో ముందుంటూ పెద్దపల్లి జిల్లాలో తనదైన ముద్ర వేసుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో తాను పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సంద ర్భంగా అల్లం వినోద్ రెడ్డి తెలిపారు. ఏదైనా ఆపద ఉంటే తన దృష్టికి తీసుకొస్తే తనకు తోచిన సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమన్, బూతగడ్డ సంపత్, తూముల మహేష్, శ్రావణ్, తూముల సుభాష్, భూత గడ్డ శ్రీనివాస్, శనిగరపు స్వరూప,కుక్క రమ్య పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ఉద్యోగులందరినీ చల్లగా చూడమ్మా

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రాజెక్టు ఉద్యోగులందరినీ చల్లగా చూడమ్మా అని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ దుర్గా మాతను పూజించారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు గల అమ్మవారి దేవాలయాన్ని ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్ సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం వర్క్ షాప్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ మాట్లాడుతూ రక్షణతో కూడిన పని చేస్తూ మిషనరీ అవైలబిలిటీ పెంచుకోవాలని అన్నారు. మొట్టమొదటిసారిగా పూజకు వచ్చిన సందర్భా న్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ వారు ప్రాజెక్టు అధికారి జంగేటి రాజశేఖర్ ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఏ.ఉద య్ భాస్కర్, బేస్ వర్క్ షాప్ హెచ్ఓడి జివి. సత్యనారాయణ, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ నక్క రమేష్,ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ ఎనగందుల సదానం దం, ఎస్ఈ ఏంఏ అజీజ్, డివైఎస్ఈ ఐ.శ్రీనివాస్, జెఈ రవీందర్, ఆలయ గౌరవ అధ్యక్షులు జక్కుల దామోదర్ రావు, అధ్యక్షులు మండల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి బచ్చ ప్రవీణ్ కుమార్, ఆలయ అర్చకులు కనకరాజు, ఏం.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ కోసం అనేక వసతులు

**- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన సెక్యూరిటీ గార్డ్ రూమ్‌ను ఏరియా జనరల్ మేనేజర్ బండి.వెంకటయ్య శుక్రవారం ప్రారంభించారు. సెక్యూరిటీ సిబ్బందికి అన్ని వసతులతో సెక్యూ రిటీ గార్డ్ రూంను నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. విధి నిర్వహణ లో సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి సంస్థ ఆస్తుల పరిరక్షణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, ఓసీపీ-3 గని మేనేజర్ పాండే, గని రక్షణ అధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, జూనియర్ ఇన్స్పెక్టర్ పిపి రాజయ్య, జమేదార్ వెంకటేశ్వర్లు, ఎస్&పిసి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా రాంకుమార్

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జిల్లా సహాయ కార్యదర్శిగా మన్నె రాంకుమార్ నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులను శుక్రవారం పెద్దపల్లి జిల్లా అధ్య క్షులు కొండల రాజేందర్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా రాంకుమార్ మాట్లాడుతూ పేద, బలహీన, అగ్రవర్ణ కుల పేదలకు నిస్వార్థ సేవలందిస్తానన్నారు. మానవహక్కుల ఉల్లంఘన లేని సమాజం కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అన్యాయం చేసేవారెవరైనా సరే వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ప్రజా సమ స్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరిం చిన నేషనల్ చైర్మన్ చెన్నుపాటి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ నందం నర్సింహు లు, అడిషనల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర, జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య www.suryaa.com



# మృతుల కుటుంబాలను పరామర్శ

## - అధైర్య పడొద్దు అండగా ఉంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

**సూర్య, చిగురుమామిడి**

మండలంలోని ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెంది న పలువురి కుటుంబాలను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన ఇందుర్తి మాజీ సర్పంచ్ పులి నర్సవ్వ, నవాబ్ పేట్ మాజీ సర్పంచ్ చెప్యాల వేణు,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కాంతాల మహిపాల్ రెడ్డి తల్లి కాంతాల పుష్పలత ఇటీవల మృతిచెందగా వారిని పరామర్శించారు, పిల్లి దుర్గయ్య,పిల్లి రాజవీర్, కంది రాజమ్మ, కొండాపూర్ గ్రామంలో వడియాల లక్ష్మి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ భూర్ల మల్లేష్‌లను మంత్రి పరామర్శించారు. బొమ్మనపల్లిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన దరిపల్లి రవి కుమార్‌తోపాటు రోడ్డు ప్రమాదంలో చెందిన చిన్నారి బొల్లి మహి కుటుంబ సభ్యులను,



రేకొండ గ్రామంలో మాడ అనిల్ రెడ్డి,గంగ్రత్ భీమయ్య, బోయిని లక్ష్మయ్య కుటుంబాలను పరామర్శించి మంత్రి ధైర్యం చెప్పారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజులారెడ్డి,ఆలయ ధర్మకర్త పూల లచ్చిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భారతీదేవి,కుతుబుద్దిన్, పరశురాములు,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి,వంగర మల్లేశం,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్, గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,పూదరి వేణు గోపాల్ గౌడ్,వంటకాల సంపత్ రెడ్డి, చింతపూల నరేందర్,వడియాల సుధాకర్ రెడ్డి,మాచమల్ల రమణయ్య,గాదెపాక సునీల్,నరాల రాజయ్య, నాయకులు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందేమేకల పరశరాములు,మాజీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బాబు మియా, నాయకులు అందె సురేష్,ఠాకూర్ నరేందర్ సింగ్,శ్రీమూర్తి రమేష్,బోయిని సురేష్,బండోజు రాజేందర్, బొమ్మగాని వెంకటేశం గౌడ్,కూతురు రవీందర్ రెడ్డి, బోయిని నరేష్, మాచమల్ల కిషోర్,మిట్టపల్లి ఆదర్శ్, రెడ్డి యాదగిరి,సబ్బని సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.నూతన పాలక వర్గం నియామకం

## - చైర్మన్‌గా గడ్డం విలాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి. కరీంనగర్ బ్యాంక్ చైర్మన్‌గా గడ్డం విలాసరెడ్డి, సభ్యులుగా మడుపు మోహన్, ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, ముద్దసాని క్రాంతి, రేగొండ సందీప్, శ్రీమతి మూల లక్ష్మి, ఏ. విద్యాసాగర్, ఈ.లక్ష్మణ్ రాజు, ఎండి సంయుద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కరాజులను నియమిస్తూ వ్యవసాయ,సహకార శాఖ నుండి జీవో ఆర్.టి నెంబర్ 490 ద్వారా నియమించినట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సంధర్భంగా వారి నియామకానికి సహకరించిన



బీసీ సంక్షేమ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కి, వ్యవసాయ, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా నాయకత్వానికి చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డితో సహా సభ్యులందరూ కృతజ్ఞతలు తెలిపినారు. 2005 సంవత్సరంలో సిటీ కాంగ్రెస్ ఆర్గనైజ్ సెక్రటరీగా తదుపరి జిల్లా కాంగ్రెస్ ఈసి మెంబర్గా, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా, 2009 సంవత్సరం నుండి 2024 వరకు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అలాగే 2010, 2011 సంవత్సరం వేములవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యునిగా దాదాపు 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక నాయకునిగా కొనసాగుతున్న గడ్డం విలాస్ రెడ్డి తనను అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ బ్యాంకు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపినారు.

## కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని టీఎన్జీవోల సంఘం నాయకులు కలవడం జరిగింది. ఈ సంధర్బంగా సోమవారం టీఎన్జీవోల



సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆద్వర్యంలో జరిగే ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు, టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫుల్ దేశాయిని, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌ని, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్‌ని, రెవెన్యూ డివిజనల్ అధికారి కే మహేశ్వర్‌ని, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ చాహత్ బాజ పాయిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎంఏ ముజీబ్ హుస్సేని, రాష్ట్ర నాయకులు అందరూ హాజరవుతారని తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తెలపడం జరిగింది. కావున నాయకులు, ఉద్యోగులందరూ స్టాండింగ్ కౌన్సిల్ మీటింగ్‌కు, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో ఎన్జీవోల కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగేం లక్ష్మణరావు కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు హర్మీంధర్ సింగ్ టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ జిల్లా నాయకులు మల్క రాజేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## 28వ డివిజన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం బిజెపి ఈస్ట్ జోన్ పరిధిలోని 28వ డివిజన్ బిజెపి పోలింగ్ బూత్ కమిటీ ఎన్నిక జరిగింది. అశోక్ నగర్ శక్తి కేంద్ర ఇన్చార్జులు గొట్టి



ముక్కుల వెంకట రమణ, ఉప్పునీటి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పోలింగ్ బూత్ నియామక ప్రక్రియలో 224 పోలింగ్ బూత్ అధ్యక్షునిగా జింక శ్యాంసుందర్, 225 బూత్ అధ్యక్షునిగా తూముల ప్రదీప్, 226 బూత్ అధ్యక్షునిగా కందుకూరి శ్రీవాత్సవ, 227 అధ్యక్షునిగా కట్ట రాజేష్, 228 అధ్యక్షునిగా మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో బూత్ కమిటీ ఎన్నికల పరిశీలకులు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శేటి సంపత్,ఆవుదుర్తి శ్రీనివాస్ డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా

**సూర్య, కొత్తపల్లి**

కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో రేషన్ బియ్యం పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతుంది. ఈ అక్రమ రవాణాకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## బాలలకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకంపై శిక్షణ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ అందిస్తున్న బాలలకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకం,2024 పై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ ఆధ్వర్యంలో న్యాయ



సేవ సదన్ లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బాలలకు న్యాయ సేవాధికార సంస్థల యూనిట్ ని నియమించారు. ఇట్టి యూనిట్ లో గల పారా లీగల్ వాలంటీర్స్, పానెల్ న్యాయవాదులకు శిక్షణను అందించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో బాలలకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకం,2024 పై పారాలీగల్ వాలంటీర్స్, పానెల్ న్యాయవాదులు, బాల నేరస్థులకు, సంరక్షణ, పరిరక్షణ అవసరమైన పిల్లలకు ఏ విధమైన స్నేహపూర్వక న్యాయ సేవలు అందించాలో తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్‌తో పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, మాజీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ గసికంటి కొమురయ్య, సీనియర్ న్యాయవాదులు కుకుట్ల కొమురయ్య రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్యానల్ లాయర్స్, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## చెస్ ప్రపంచ చాంపియన్ ఖేల్ రత్న అవార్డు గ్రహీత గుకేష్‌ని కలిసిన అనూప్ కుమార్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



చెస్ క్రీడలో ప్రపంచ చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్న దొమ్మరాజు గుకేష్, భారత మహిళల నెంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపిలను కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్, కోచ్, ఇంటిగ్రేటెడ్ చెస్ జిల్లా కార్యదర్శి కంకటి అనూప్ కుమార్ మర్యాదపూర్వకంగా ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా అనూప్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. వెంకటేశ్వరుని ప్రతిమలను జ్ఞాపికలుగా అందించారు. ఈ సందర్భంగా అనూప్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చెస్ క్రీడను శాసించే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. గుకేష్, హంపి, అర్జున్, ప్రజ్ఞనంద, విశ్వనాథన్ ఆనంద్ ల స్ఫూర్తితో చెస్ క్రీడ క్రేజీ క్రీడగా మారిందన్నారు. వీరందరి స్ఫూర్తితో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చెస్ క్రీడకు విశేష ఆదరణ వచ్చిందన్నారు. భవిష్యత్తులో వీరందరి స్ఫూర్తితో చెస్ మెగా టోర్నీని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## జమ్మికుంటలో పత్తి క్వింటాల్ గరిష్ఠ ధర రూ. 7,350

**సూర్య, జమ్మికుంట**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం విడి పత్తి 158 క్వింటాల్‌లు 14 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ఠ ధర రూ.7,350,



మోడల్ ధర రూ.7,250, కనిష్ట ధర రూ.6,800 పలికింది. కాటన్ బ్యాగులలో 8 క్వింటాల్‌లు ముగ్గురు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ఠ ధర రూ.6,700, మోడల్ ధర రూ.6,400, కనిష్ట ధర రూ.6,200 పలికిందని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. శని, ఆది వారాలు మార్కెట్ కు సాధారణ సెలవులు కాగా తిరిగి ఈ నెల 20 సోమవారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే ఇంటిపై దాడిని ఖండించిన చల్ల హరి శంకర్

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ గుండాల దాడిని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తూ, ఈ దాడి చేయించిన చొప్పదండి శాసనసభ్యులుపై దాడికి పాల్పడ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు మళ్లీ పునరావృతం అయితే తిరిగి ఎదురుదాడులు తప్పవని అని నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ హెచ్చరించినారు.

## యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**

అఖిల భారత యాదవ మహాసభ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం హుజురాబాద్‌లో యాదవ సంఘ



నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు నగరం సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు బద్దుల రాజ్ కుమార్‌లు మాట్లాడుతూ యాదవుల ఎదుగుదలకి అందరూ పాటుపడాలని, రానున్న స్థానిక సంస్థల్లో యాదవులు సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మక్కపల్లి కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపిపి బండి రమేష్ యాదవ్, కన్నబోయిన మహేందర్ యాదవ్, బెల్లి రాజయ్య యాదవ్, గడ్డి రాములు యాదవ్, గండు ప్రశాంత్ యాదవ్, బోయిని సంపత్ యాదవ్, మేరుగు రమేష్, శ్రీనివాస్, శంకర్, మాదం ఐలయ్య, సమ్మయ్య, తిరుపతి, రాజు, సంపత్, మల్లికోట తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న భూములకే రైతు భరోసా

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, హుజురాబాద్**



కేవలం సాగు చేస్తున్న భూములనే రైతు భరోసా కింద నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో జరుగుతున్న రైతు భరోసా సర్వేను ఆమె పరిశీలించారు. వ్యవసాయేతర భూములు, ఇటుక బట్టీలు, కోళ్ల ఫారాలు ఉంటే వాటిని మినహాయించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బంది వెళ్లి స్వయంగా పరిశీలించారని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ కనకయ్యను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భీమ్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ ప్రణాళికలను నిర్వహిస్తూ పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝు ఇసుక రవాణపై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానేరు నది పై మొత్తం 6 ఇసుక రీచ్ లకు అవకాశం ఉందని అన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద 2, ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద 1, సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద 1, తంగలపల్లి మండలం చింతపల్లి వద్ద 1 మండేపెల్లి వద్ద 1 ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 17 కేనాల్ లైనింగ్ పనులను పరిశీలించి సమర్పించిన నివేదిక వివరాలను పరిశీలించి 35 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోనే చెక్ డాం ముంపు ప్రాంతం నుంచి తరలించేందుకు అనుమతి అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడ ఇసుక కొరత రాకుండా చూడాలని, ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటుపై ఇసుక కమిటీ సభ్యులను, సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి, సిరిసిల్ల తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య మహిళపై విస్తృత ప్రచారం చేయాలి

## - క్యాంపులు నిర్వహించి 100 శాతం పరీక్షలు పూర్తి చేయాలి

## - వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి నూరు శాతం మంది మహిళలకు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వార్డుల్లో, గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాల న్నారు. క్యాంపు ఏర్పాటు చేయబోయే ముందు రోజు పంచాయతీ సిబ్బంది సహకారంతో టామ్ టామ్ చేయాలని అన్నారు. హెల్త్ క్యాంపుల్లో అన్ని సౌకర్యాలు సమకూర్చుకోవాలని, మహిళా ఆరోగ్య సిబ్బంది ఉండేట్లు చూసుకోవాలని అన్నారు. బిపి, షుగర్ నియంత్రణకు సంబంధించిన అన్ని మందులు ప్రభుత్వాస పత్రిల్లో ఉంటాయన్న విషయం చాలామందికి తెలియక కొనుగోలు చేస్తున్నారనితెలిపారు. ఆరోగ్యం మహిళ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రిలో లభించే మందుగోళీల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మొదటి కాన్పులో సాధారణ డెలివరీకి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డెలివరీ తేదీ సమీపిస్తున్నప్పుడు గర్భిణీకి, ఆమె కుటుంబ సభ్యులకి సాధారణ ప్రసవం పట్ల కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సమయంలో పిల్లల డాక్టర్ని కూడా అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నిస్తామ న్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా వ్యాధులు గుర్తించి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేసిన కేసులపై సమీక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా జరిగిన డెలివరీలు, నమోదైన గర్భిణీల వివరాలను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ వీరారెడ్డి, అడిషనల్ డిఎంహెచ్వో సుజాత, ప్రోగ్రాం అధికారి సనా పాల్గొన్నారు.




# సమాంతరంగా పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనిలో కమ్యూనిటీ హాల్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూపెరుగుతున్న పట్టణానికి అనుగుణ ంగా వేములవాడ పట్టణం అభివృద్ధి చెందుతుం దన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభవ ౦వుతుందని, ఈ నెల 21 నుండి ప్రతీ గ్రామాల్లో, పట్టణాల్లో గ్రామస భలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 10 సంవత్స రాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చేయబోతు న్నామన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. భూమి లేని నిరుపేదలకు 12 వేల ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని, సమాంతరంగా వేములవాడ పట్టణ, రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 47 కోట్లతో రోడ్డు వెడల్పు, 77 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ, 35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తామని, రాజకీయాలకు అతీతంగా వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు.





# పురుగుల మందు తాగి మహిళ మృతి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికీ చెందిన నాంపల్లి సూరవ్వ (55) అల్సర్, కడుపు నొప్పి, ఇతర అనారోగ్య కారణాలతో గురువారం ఉదయం గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతిరాలి కుమారుడు నాంపల్లి మహేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చొప్పదండి ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు.

# ఇదెక్కడి చోద్యం..?

## - వినియోగం అధికారిది..చెల్లింపు ఐకెపిది

**సూర్య, మల్లాపూర్**



ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వాడకం పొదుపు చేయాల్సిందిపోయి వ్యక్తిగత అవసరాలకు వినియోగించినప్పటికి మండల అధికారి చోద్యం చూస్తున్నట్లు వ్యవహరి ంచడం పట్ల సామాన్యుల విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఓ ఉద్యోగి నిత్యం తన ఎలక్ట్రానిక్ స్కూటీ కి చార్జింగ్ పెడుతూ వ్యక్తిగత అవసరాలకు ప్రభుత్వ కార్యాలయ విద్యుత్ వినియోగిస్తున్నారని విద్యుత్ వాడకం పై ఏపిఎం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని కార్యాలయానికి వస్తున్న ప్రజలు బహిరంగంగానే పలురకాలుగా విమర్శిస్తున్నారు. ఈ విషయమై ఏపిఎం ని వివరణ కోరడానికి ఫోన్ కాల్ ద్వారా సంప్రదిస్తే స్పందించలేదు. ఏదిఏమైనప్పటికీ అధికారి వ్యక్తిగత పనులకు వినియోగిస్తున్న విద్యుత్ బిల్ ఐకెపి కార్యాలయం చెల్లించడం పై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# తహసీల్దార్ కార్యాలయంపై దాడి..

## - నిందితులకు ఏడాది జైలు శిక్ష

## - రూ. 3 వేల జరిమానా

**సూర్య, కోనరావుపేట**

తహసీల్దార్ కార్యాలయం పై దాడి చేసిన నిందితులకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.3 వేల జరిమానా విధించినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2017మార్చి 19న కోనరావుపేట తహసిల్దార్ ఆఫీస్ లో నిమ్మపల్లికి చెందిన జవ్వాజి విమల అంగన్వాడీ టీచర్, చంద్రకళ చౌక ధరల దుకాణం డీలర్, మేదరి దేవయ్య, బండ రాజయ్య బండ సత్తయ్య, పూజమ్ రాజయ్య ,గంగాధర్, పూజం లింగయ్య, రెడ్డి మల్ల లచ్చయ్య, మ్యాదరి మధు, జవ్వాజి గంగాధర్ లు కార్యాలయం లోకి దౌర్జన్యంగా చొరబడి సిబ్బందిని బయటకు వెళ్లగొట్టి ఆఫీస్ ఫర్నిచర్ ను ధ్వంసం చేసి భయానక వాతావరణం సృష్టించారు. ఈ ఘటన లో అప్పటి తహసిల్దార్ నాగరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు చేయగా,అప్పటి సీయంసి ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారని, కేసు పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం జవ్వాజీ విమల తో పాటు 10 మంది నిందితులపైన నేరం రుజువు అయినందున ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.3 వేల జరిమానా విధించారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందుతులు జిల్లా కోర్టు లో అప్పీల్ చేయగా జిల్లా న్యాయమూర్తి వారి అప్పీల్ ను తిరస్కరిస్తూ ఒక సంవత్సరం జైలు శిక్ష విధించిడం జరిగిందని ఎస్ఐ వివరించారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన పడాల రాహుల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ తెలంగాణ రాష్ట్ర రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ గా నియమి తులైన తరువాత మొదటి సారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ రోడ్ భద్రత వారోత్సవాలు గురించి, రవాణా శాఖకు సంబంధించిన పలు అంశాలు, ప్రోటోకాల్ అంశాలపై జిల్లా కలెక్టర్ తో పడాల రాహుల్ చర్చించడం జరిగింది.

# బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయండి

**- సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు, అలారం సిస్టం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి**
**- రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని**

బ్యాంకు అధికారులు, సిబ్బంది స్థానిక పోలీసు అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను నియంత్రించవచ్చునని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఉన్న ఏసిపి లు వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకులు, ఏటీఎం ల వద్ద తీసుకోవాల్సిన భద్రత ప్రమాణాలపై సీపీ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ లో 109 బ్యాంకులు, 79 ఏటీఎం సెంటర్స్, మంచిర్యాల జోన్ పరిధిలో 109 బ్యాంకు లు, 89 ఏటీఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని తెలిపారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఏటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సీపీ ఆదేశించారు. నిరంతరం సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, కమీషనరేట్ పోలీసులు నిర్వహించిన ఆడిట్‌లో దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరనే విషయం తెలిసిందని అన్నారు.



ఈ సమావేశం అనంతరం అన్ని ఏటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, సెక్యూరిటీ గార్డులను నియమించాలని, దోపిడీ జరిగి సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి డ్యూటీలో ఉన్న గార్డుకు బ్యాంకు ప్రవేశ ద్వారం వద్ద ఒక డిఎఫ్ఎండి (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్) ను ఏర్పాటు, హెచ్.హెచ్.ఎం.డి (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందించాలని సూచించారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్, సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో బ్యాంక్ వద్ద ఉంచాలని, కొత్తగా నియమితులైన వారు, తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి అవి పని చేకుండా చేసి దొంగతనాలు చేస్తున్నారని, డివిఆర్‌లను దొంగిలించి వాటిని ధ్వంసం చేస్తున్న దృష్ట్యా డివిఆర్‌లను సీక్రెట్ ప్రాంతాలలో దాచాలని చెప్పారు. అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్‌లో భాగమైన నిజమైన కస్టమర్‌లు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడానికి, ఆయుదాలు ఉపయోగంపై సెక్యూరిటీ గార్డులకు శిక్షణ ఇవ్వాలని,సెక్యూరిటీ గార్డ్ బ్యాంకు లోపల, బయట పరిసరాలను, వ్యక్తులను వారి కదలికలు, ప్రవర్తనలను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఇంకా ఈ సమావేశంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, ఏఆర్ ఏసీపీ లు ప్రతాప్, సిసిఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐ దామోదర్,బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించిన మండల నోడల్ అధికారి బి శేషాద్రి

**సూర్య తంగళ్ళపల్లి**



పాపయ్య పల్లె గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నాలుగు పథకాలు ప్రవేశ పెడుతున్నందున దరఖాస్తుదారుల ఇంటింటా ఫీల్డ్ సర్వే వెరిఫికేషన్ లో భాగంగా మండల నోడల్ అధికారి శేషాద్రి,ఎంపీడీవో లక్ష్మీనారాయణ దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మీర్జా అహ్మద్ బేగ్, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన పది లక్షల రూపాయల సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడుజె ప్రవీణ్ కుమార్,ఎఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం10 లక్షల రూపాయలు మంజూరుకు కృషి చేసిన, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గంగు కొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గంగు మహేష్,నాయకులు నలువాల జలంధర్ రెడ్డి,రాజిరెడ్డి,గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపోందిస్తాయి

**సూర్య కొత్తపల్లి**



నాగులమల్యాల అంబేద్కర్ యువజన సంఘము ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం ఫైనల్‌లో RNP టీం విజయం సాధించగా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి ఉల్లేందుల మహేష్ హాజరై గెలిచిన టీం కు ట్రోఫీ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అయన పేర్కొన్నారు. యువత తప్పుదోవ పట్టకుండా క్రీడలు, మహనీయుల పుస్తకాలు ఎప్పుడు చదవాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లేందుల అరుణ్, మ్యాక నాగరాజు, సందరగిరి చందు, రెండు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై మాజి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేసిన అనుచిత వాక్యాలను నిరసిస్తూ మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ ఆద్వర్యం లో కాంగ్రెస్ నాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ లో మాజి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దిష్టి బొమ్మను దహనం చేశారు.సుంకే రవిశంకర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొరల తొత్తుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అహర్నిశలు ప్రజాల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఇంకోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊర్లలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్, వైస్ చైర్మన్ వినోద్ రెడ్డి, మహమ్మద్ హుస్సేన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, రఫీ తదితరులు అన్నారు.

## సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ సీనియర్ నాయకులు

**సూర్య కొత్తపల్లి**



కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రజా పాలనలో భాగంగా అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వ అధికారులు సర్వే కొనసాగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే, ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని కమాన్పూర్ గ్రామంలో చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం నాగప్రసాద్ ఆయన సతీమణి యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు సిరిపురం లావణ్య పాల్గొన్నారు. నిరుపేద అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా సర్వేలో పాల్గొని ప్రభుత్వ అధికారులకు సహకరిస్తూ సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరిపురం నాగప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఆరు పథకాల గ్యారంటీలో ఇప్పటికే కొన్ని పథకాలు అమలవడం జరిగిందని, అందులో భాగంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కొత్త రేషన్ కార్డులను అందించే ప్రక్రియ త్వరలోనే ముగుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా పాలన ప్రభుత్వమని తెలిపారు.

## ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**సూర్య కొత్తపల్లి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీలు ఇచ్చిన విధంగా తక్షణమే ఆరు గ్యారెంటీలను అమలుచేసి చిత్తశుద్ధిని చాటుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులపై పాల్పడుతుందని ఇటువంటి పద్ధతులను మానుకొని తక్షణమే వారు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారు అని తెలిపారు. ఆయన వెంట బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

## కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీకి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశ్నిస్తుంటే గిట్టని కాంగ్రెస్ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసినట్లుగా తాము కూడా సిఎం దిష్టిబొమ్మను జంతువులపై పెట్టి ఊరేగింపు చేయవచ్చు కానీ అది సంస్కారం కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు చేతనైతే ప్రజలకు మేలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు హర్షద్, ఇర్ఫాన్, భరత్ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



సిఎం రేవంత్ రెడ్డిని, మంత్రులను, ఎమ్మెల్యేలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విమర్శించడాన్ని నిరసిస్తూ శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగించి దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డిని, మంత్రులను దూషించడం మానుకోవాలని, తన నోటి దురుసుతో సంచలన కొరకు మీడియాలో కనబడాలని తాపత్రయం మానుకోవాలని అన్నారు. మరోసారి సిఎం, మంత్రుల జోలికి వస్తే ఊరుకోమని అన్నారు. హుజురాబాద్ లో ఆయనను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లూరు కిరణ్, దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, కిరణ్ రెడ్డి, ప్రతాప నాగరాజు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఆలేటి సుశీల, యేముల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ చైర్మన్ శంకర్‌కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**




హుజురాబాద్ పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్‌ను శుక్రవారం హుజురాబాద్‌లో బిసి సంఘ రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్నలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచి భక్తుల యొక్క మన్నలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఆకుల సదానందం, బొంగోని వెంకటయ్య, అంతం లింగారెడ్డి, మల్లారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్, జూపాక నరసింహ చారి, తాళ్లపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ దేవాలయానికి బీరువా వితరణ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయానికి గుండేటి విశ్వనాథం వారి కుమారులు బీరువాను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరఫున వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హనుమండ్ల సత్యనారాయణ, వేముల చంద్రశేఖర్ రెడ్డి, రాజమౌళి, మెరుగు మల్లేశం, పవన్, చిట్యాకుర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కారుణ్య ఉద్యోగం తండ్రి ఇచ్చిన వరం

## - ఉద్యోగం కాపాడుకోవడం మీ బాధ్యత - ఆర్జీ-3 జీఎం సుధాకర రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో శుక్రవారం జీఎం నరేంద్ర సుధాకర్ రావు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. రామగుండం-3 ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగులకు సంబంధించిన 10 మందికి కారుణ్య నియామక ఉద్యోగాల ఉత్తర్వులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కారుణ్య ఉద్యోగం తండ్రి ఇచ్చిన వరమన్నారు. ఉన్నత చదువులు చదివి నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగానికి ఉన్న ప్రాధాన్య తను గుర్తించి సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్ ఉద్యోగంలో చేరుతున్నారని, అయితే ఆ స్థాయికి తగ్గట్టుగా పని చేయాలని కోరారు. అధికారులు, సూపర్ వైజర్ల ఆదేశాలను పాటిస్తూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, భద్రతతో విధులు నిర్వహించాలని కోరారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై విధులకు గైర్హాజరు కావద్దని కోరారు. సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణ తో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముందుందు మంచి పదోన్న తులు సాధించి కుటుంబంతో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓటూ జీఎం గుంజపడుగు రఘుపతి, సీఎంఓ అధ్యక్షుడు చిట్ట వెంకటరమణ, పర్సనల్ డీజీఎం, అధికార ప్రతినిధి బీ. సుదర్శనం, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, సీనియర్ పీఓ వడ్లకొండ సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ మేడిపల్లి సత్యంపై అనుచిత వ్యాఖ్యలు

## - ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, బోయినపల్లి**



జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. కొడగాని వెంకటేష్ ఆధ్వర్యంలో బోయిన్పల్లి మండల కేంద్రంలోని ఆర్ఎంపీ పీఎంపీ భవన్ లో ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం పై సుంకె రవి శంకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొడగాని వెంకటేష్ మాట్లాడుతూ సుంకె రవిశంకర్ తను పదవిలో ఉండగా ప్రతి పనికి ఐదు నుంచి పది శాతం కమీషన్లు తీసుకున్నారని, ఎంపీటీసీ, జడ్పిటిసి,మార్కెట్ కమిటీ వంటి పదవులను పైసలకు అమ్ముకున్నారని, అలాగే మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ని అవమాన పర్చేలా వాఖ్యలు చేస్తే బోయినపల్లి మండలం లో తిరగనీయమని హెచ్చరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ సుంకె రవి శంకర్ తన పద్ధతి మార్చుకోవాలని, సత్యం అన్న ఎంఎల్ఏ పదవి చేపట్టిన ఒక్క సంవత్సరంలోనే బోయినపల్లి మోడల్ స్కూల్ కి 25 లక్షలతో రోడ్డు నిర్మాణం కోసం సాంక్షన్ చేశారని, అలాగే ఒక్క పైసా కమీషన్ తీసుకోకుండా నియోజకవర్గంలోని అయిదు మార్కెట్ కమిటీలు ఒక్క పైసా తీసుకోకుండా ఇచ్చారని. ఇంతకు ముందు ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఆరోపణలు మరియు సుంకె రవిశంకర్ చేసిన అవినీతి కమీషన్ల విషయం ప్రజలకి అర్థం అయి మేడిపల్లి సత్యం ను ముప్పయి ఏడు వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డా. కొడగాని వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి, రామంచ శేఖర్, యాస అనిల్, గడ్డి కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో బీద ప్రజలకు వైద్య సేవలు అందించాలి

## - పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు తక్కువ ధరలో వైద్య సేవలు అందించాలి అని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కోరారు. శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కరీంనగర్ పట్టణానికి చెందిన డాక్టర్ కొమ్ము కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకే న్యూరో మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క క్యాలెండర్‌ను శుక్రవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో బీద ప్రజలు ఉన్నారని వారికి వైద్య సేవలు అందించి ఆదుకోవాలని అన్నారు. బీదవారికి సేవ చేయడం పుణ్య కార్యక్రమం అని అన్నారు. అలాగే కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ కొమ్ము కిరణ్ సైతం పేదవారికి సేవలు చేస్తున్నారని, ఆయన గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఆయన పేద ప్రజల బాధ తెలుస్తుందని అందుకొరకే ఆయన పేదలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, జూలపల్లి మాజీ ఎంపీటీసీలు, బొల్లంపల్లి తిరుపతి గౌడ్, సేవ్వ శంకరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సిలారం మల్లయ్య, మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్, జంగేపల్లి అజయ్, అన్నవేణ లక్ష్మీరాజం, ఆటో యూనియన్ అధ్యక్షుడు మట్ట నరసయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దాసరి రామస్వామి, అంబటి కనకయ్య, గుండారం గ్రామ కార్యదర్శి బచ్చల భాస్కర్, ఇనగంటి ప్రభాకర్ రావు, గుర్రాల చంద్రమౌళి, రాజమల్లు, కోలేటి రమేష్, పాత్రికేయుడు జబ్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## గర్భధారణపై ఏఎన్ఎంలకు అవగాహన సదస్సు

**సిరిసిల్ల సూర్య టౌన్**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆధ్వర్యం లో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఏఎన్ఎంలకు జిల్లాలోని ఐఎంఏ హాల్లో ప్రమాద గర్భాధారణ నిర్వహణ, శిక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ చరిత్ర తెలుసుకొనుట వారి రక్తహీనత, అధిక రక్తపోటు, పశువపూర్వ రక్తస్రావం,మూర్ఛ రోగం, కామెర్లు,గత సిజేరియన్ సెక్షన్, గుండె జబ్బుతో గర్భాధారణ,గర్భాధారణలో ఊపిరి ఆడకపోవడం,పిండం ఎదుగు దల పరిమితి,గర్భం సమయములో 20 వారాలకు ముందు రక్తస్రావం అవడం, నెలలు నిండకుండానే ప్రసవం, గర్భాధరణ సమయంలో హెచ్ఐవి, తగ్గిన పిండం కదలికలు, మానసిక ఆరోగ్యం,గర్భాధరణ సమయంలో బరువు పెరుగుట, పెరినియల్ ట్రామా నివారణ లాంటివి ముందస్తుగా గుర్తించి మాతృ,శిశు మరణాలను తగ్గించాలని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామంలో జె.రవీనా (బర్ల) స్వామి 35,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీ నివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జె ప్రవీణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కదారి సునీల్ రెడ్డి,మండల నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్,ప్రశాంత్, రవి,చెంద్రయ్య, సత్తయ్య, మల్లయ్య, కూతురి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలని మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఎంపిక చేసి ఉచిత రవాణా సౌకర్యం కల్పించి రేకుర్తి హాస్పిటల్ తీసుకెళ్లడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో ఇంకా ఎంతో మంది పేద వారికి సహాయం చేయడం లక్ష్యంగా లయన్స్ క్లబ్ ముందుకు వెళ్తుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణు మూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుసం శ్రీనివాస్ చారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణిని చల్లగా కాపాడు తల్లి

**- ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థను చల్లగా కాపాడు తల్లి అని దుర్గాదేవి ఆలయంలో ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య పూజలు నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన దుర్గాదేవి అమ్మవారి ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ప్రతిష్ట మహోత్సవ పరిపూర్ణ ఫల సిద్ధి కొరకు "మండల మహోత్సవం" నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య-వనజ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. జగన్నాథ ఆచార్యులు మండల మహోత్సవ పూజా కార్యక్రమాలను శాస్త్రోత్తంగా నిర్వహించారు. ఓసీపీ-3 ప్రాజెక్ట్ కి కేటాయించిన లక్ష్యాలను రక్షణతో అధిగమించి ఉద్యోగులందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ పూజ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవ రావు, ఓసీపీ-3 గని మేనేజర్ పాండే, గని రక్షణ అధికారి పాపయ్య, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ శ్యాంసన్, ఫిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, గని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెస్క్యూలో 25 సంవత్సరాలు పూర్తి చేయడం గర్వకారణం

**- రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు గ్రహీతలకు సన్మానం**

**- జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రెస్క్యూలో 25 సంవత్సరాలు పూర్తి చేయడం గర్వకారణమని రెస్క్యూ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రామగుండం ఏరియాలోని ప్రధాన రెస్క్యూ స్టేషన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సింగరేణి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఝార్ఖండ్ రాష్ట్రం లోని ధన్బాద్ రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు తీసుకున్న సందర్భంగా చల్లా రవీందర్ రెడ్డి, బత్తుల రమేష్, మడకంటి శ్రీనివాస్,మహమ్మద్ ఖాసిం, కటుకూరి రవీందర్ రెడ్డిలను శాలువాతో ఘనంగా జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు, ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి, నరసింహామూర్తిలు సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇకముందు కూడా ఇంత ఆరోగ్యంగా సేవలందించాలని, సింగరేణి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, ఈ అవార్డును ధన్బాద్‌లో కుటుంబ సభ్యులతో కలిసి తీసుకోవడం కూడా ఎంతో సంతోషమని అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య**

**సూర్య వేములవాడ**

మహిళా సంక్షేమంకు బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుందని బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన తమ వంతు కృషి చేస్తామని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళా జనాభా ప్రాతిపదికపై, మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులను కేటాయించాలని కోరారు. ప్రస్తుతం రిసోర్స్ పర్సన్స్ గా పనిచేస్తున్న మహిళల ద్వారా వారి సహకారంతో, రాష్ట్రం లోని మహిళలను చైతన్య పరుస్తూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేపట్టుచున్న సంక్షేమ పథకాలను వినియోగించుకునే లాగ అవగాహన కల్పించుటకు , రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన గ్రామ,మండల, జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తామని కొండ దేవయ్య అన్నారు. రాష్ట్ర, కేంద్ర



ప్రభుత్వాలు మహిళ సంక్షేమం కొరకు ఎన్నో పథకాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ,వాటి ప్రచారం వాటిపైన సరియైన అవగాహన లేకుండం వలన మహిళల కొరకు చేపట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో వినియోగం జరుగడం లేదన్నారు. అందుకుగాను బీసీ సాధికారిత సంఘం పక్షాన అవగాహన సదస్సులను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుస్సాపూర్ శంకర్ అన్నారు. గతంలో కులవృత్తులపైన ఆధారపడి దర్జాగా అట్టడుగు,బడుగు,బలహీన వర్గాలు జీవనాన్ని సాగించారని,నేడు రోజురోజుకు కులవృత్తులు అంతరించిపోతుండడంతోపురుషులతో పాటుగా మహిళలకు కూడ ఉపాధి కరువైందని, మహిళలను చైతన్య పరుస్తూ,వారికి ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల పైన ఉన్నదనీ రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బాజినేని రాజేందర్ అన్నారు. మహిళా సంక్షేమం కొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు ఏమాత్రం సరిపోవడం లేదని, మహిళా జనాభా ప్రాతిపదికపై రానున్న 2025-2026 ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ నిధులు కేటాయించాలని, ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సాధికారిత సంఘం అధికార ప్రతినిధి మైలారం రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలి.

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాల కార్యక్రమాలకు సంబంధించి అర్హుల జాబితా ఎంపికకు చేపట్టిన సర్వే పనులు రెండు రోజులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లిలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాల అర్హుల ఎంపిక ప్రక్రియ సర్వే రెండు రోజులలో పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం వార్డు సమావేశాలు నిర్వహించి రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామాలలో వ్యవసాయ యోగ్యం కాని భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మొదటి దశలో అత్యంత పేదలకు అవకాశం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ స్వప్న, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెల్మెడ వ్యాఖ్యలను ఖండించిన ఆర్ఎంపి డాక్టర్లు

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి రోజున ఆర్ఎంపీ క్లినికుల పైన రైడింగ్ చేసిన అంశంపై బీఆరెస్ నేత చెలిమెడ లక్ష్మీనరసింహారావు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దీన్ని వక్రీకరిస్తూ ఆర్ఎంపీల పైన కావాలని ఆది శ్రీనివాస్ రైడింగ్ చేపిస్తున్నాడని తప్పుగా మాట్లాడడం జరిగిందన్నారు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నామ అన్నారు. చెల్మెడ లక్ష్మీనరసింహారావుని పూర్తిగా అవగాహన లేని అర్థరహితమైన మాటలన్8 తెలియజేస్తున్నామని వారన్నారు. ఆర్ఎంపి, పిఎంపీలమైన మాకు ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటూ అన్ని విధాలుగా మాకు సహకరిస్తున్నారని, కావాలని వారి స్వార్థ రాజకీయం కోసం అవగాహన లేకుండా చెల్మెడ మాట్లాడారని, దీనిని పూర్తిగా తప్పుపడుతున్నామన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో గత కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ట్రైనింగ్ ఇప్పించిందని, మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమే మాకు చేదోడు వాదోడిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి రవీందర్, వెంకన్న, సోయినేని కరుణాకర్. వాసాల రాజేందర్. బాలయ్య, నరేందర్ శంకర్ నరసయ్య, దాసు వెంకన్న, సుధాకర్, అంజయ్య సుమారు 50 మంది ఆర్ఎంపి, పిఎంపిలు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలపై దాడులు అర్థ రహితం

**- బిఆర్ఎస్ నాయకుడు చెల్మెడ లక్ష్మీనరసింహారావు**

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలపై దాడులు చేయడా న్నిబీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తీవ్రంగా ఖండించారు. వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తుందని, డిఎంహెచ్ఓ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన నేతలపై ఎందుకు అధికారులచే, పోలీసులతో దాడులు చేయిస్తున్నారని ప్రశ్నించారు. డిఎంహెచ్ఓను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అవగాహన లేకుండా జిల్లా వైద్యాధికారి ప్రవర్తిస్తున్నారని, విధులు నిర్వర్తించాలని లేకుంటే రాజీనామా చేయాలని, లేదా లీవ్ లో వెళ్ళిపోవా లన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఆర్ఎంపీల విషయం ఉందని దానిని ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మర్చిపోవద్దన్నారు. బిఆర్ఎస్ నేతలపై దాడులు చేస్తే చట్ట ప్రకారంగా వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, సిరిగిరి చందు, కొండ కనకయ్య, నరాల శేఖర్, నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, కమలాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సుంకపాక రాజు, సంధ్యరాణి, సందీప్, రాకేష్, సాయి, ఉమర్, రఫీక్ , అసద్, మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, నాయకులు దప్పుల అశోక్, ప్రభాకర్ రావు, మంతెన సంతోష్, ప్యాక్స్ ఛైర్మెన్ రామ్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ కు విద్యుత్ ను నిలిపివేసిన సెస్ అధికారులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యుత్ బకాయలు చెల్లించక పోవడంతో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి సెస్ అధికా రులు విద్యుత్ ను నిలిపి వేశారు.విద్యుత్ సరఫరా లేకపో వడంచే సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో అంధకారం అలుము కుంది.కోట్లలో పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించకపోవడంతో సెస్ ఉద్యోగులు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ంలో కంప్యూటర్,ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయ ాయి.సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులు అంధకారంలో విధులు నిర్వర్తించారు.విద్యుత్ సరఫరా లేక కంప్యూటర్, ఇంటర్నెట్ తదితర సేవలు నిలిచిపోవడంతో పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు.మున్సిపల్ నుండి దాదాపు రూ.4 కోట్ల పైగా విద్యుత్ బకాయిలు రావాల్సి ఉందని సెస్ అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో సెస్ అధికారులు విద్యుత్తును పునర్ధరించారు.

## నిధుల మంజూరుపై బీజేపీ నాయకుల హర్షం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈజీఎస్ నిధులు రూ.35 లక్షలు మంజూరు చేయడంపై బిజెపి నాయకులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు మిరియాల్కర్ బాలాజీ మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈజీఎస్ నిధుల ద్వారా మండల కేంద్రంతో పాటు నిజామాబాద్ ,మరిమడ్ల, వెంకట్రావుపేట, పల్లిమక్త,ధర్మారం,కొండాపూర్ గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా నిధుల విడుదలకు కృషి చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ, చెన్నమనేని వికాస్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి జింక వెంకటి, కోశాధికారి వామన్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సురేష్ గౌడ్, నాయకులు మోత్కుమోహన్ నరసయ్య, జయంత్,జితేందర్,శ్రీనివాస్,శంకర్,భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు

**సూర్య హుజురాబాద్**

ప్రజా ప్రతినిధి పాడి కౌశిక్ రెడ్డిని అవమాన పరుస్తూ శుక్రవారం హుజురాబాద్ లో బిఆర్ఎస్ నాయకులను రెచ్చగొట్టే విధంగా చర్యలకు పాల్పడిన యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులపై బిఆర్ఎస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య విలువలకు చోటు లేకుండా ఇలాంటి దుశ్చర్యకి పాల్పడి బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను, అభిమానులను రెచ్చగొట్టడమే కాకుండా హింసను ప్రేరేపించే విధంగా ఉన్నందున శాంతి భద్రతల నిమిత్తం వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో సిఐని కోరారు. పోలీసు వారిని సవినయంగా కోరుతున్నాము. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు రాము, ఆర్షద్, అఖిల్, భరత్ రెడ్డి, షఫీ, అఖిల్, ఇర్ఫాన్ తదితరులు ఉన్నారు.

## 21 జాబ్ మేళా నిర్వహణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

కేఎల్ టెక్నికల్ సర్వీసెస్ హైదరాబాద్ లో ఖాళీగా ఉన్న యాభై వైర్మెసింగ్ అసోసియేట్ పోస్టులకు ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతిరావు తెలిపారు. అర్హులైన జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం ఈనెల 21 మంగళవారం రోజున జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం మొదటి అంతస్తులో గల 225 రూమ్ నంబర్ లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన ఆపై చదివిన వారు అర్హులని వయసు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 7093172221, 8985336947, 8121262441 నందుసంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు తెలిపారు.

## కనగర్తిలో కాట్రేవుల పండుగ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం కనగర్తిలో సంక్రాంతి పండుగ సందర్భంగా రైతులు కాట్రేవుల పండుగను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు తమ పశువులను శు భ్రంగా కడిగి ఎడ్లకు, గేదెల కొమ్ములకు తైలాలనుపూసి అందంగా అలంకరణ చేశారు. పందిరి వేసి పశువుల కాపరిగా బావించే కాటమరాజు ప్రతిమ, పశువుల ప్రతిమలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించారు. పూజించిన జలాలను పశువులపై చల్లారు. పశు వులను కాటమరాజు ప్రతిమ చుట్టూ తింపుతూ తమ పశు సంపదను కాపాడాలని వేడుకున్నారు.. తాతల కాలం నుంచి వస్తున్న ఈ ఆచారాన్ని ప్రతి ఏటా తప్పకుండా కొనసాగిస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, రైతు నాయకుడు బెంద్రం శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



